


# 4 పథకాలు 45 వేల కోట్లు

- పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి
- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు.




ఖమ్మం, మహా

వివరాలకు లోపలి పేజీల్లో



## అంగరంగ వైభోగంగా గోదా-రంగనాథ కళ్యాణం

ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో సోమవారం ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదా - శ్రీరంగనాథ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు .



## సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

- పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

మహా పత్రిక
ANN తెలుగు




# 4నాలుగు పథకాలు 45 వేల కోట్లు

## పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క

**ఖమ్మం, జనవరి -13, మహా:** పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నా మని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటేశ్వర్లు , అశ్వరావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ , వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హుడికి సహాయం అందేలా చూడాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ వాడుతూ పారదర్శకంగా అర్హుల ఎంపిక ఉండాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని అన్నారు.

### 6 కీలోల సన్న బియ్యం

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని, ప్రతి ఒక్కరికి 6 కీలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

### డేటా చాలా కీలకం

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు.

### రుణాలు అందడం లేదు...

మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని , దీనిని పరిష్కరించాలని అన్నారు. గతంలో దళిత బంధు వంటి పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో కాకుండా రెండో విడతలో జారీ చేయాలని అన్నారు.

### గణతంత్ర దినోత్సవం నుంచి...

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాటాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు.

### రైతుల కోసం పని చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులు పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందాలని అన్నారు.

### నిరుపేదలకు మొదటిగా ఇవ్వాలి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి దశలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి లాటరీ పద్ధతిలో వాళ్లకు ఇండ్ల కేటాయింపు చేయాలని సూచించారు.

మహా పత్రిక
ANN తెలుగు







# పేదోడు అయితే చాలు!

**పాలేరు, జనవరి 13, మహా:** కులం లేదు.... మతం లేదు... ఏ పార్టీ అని అడగం.... సంక్షేమం ఇస్తే వచ్చేసారి మా పార్టీకి ఓటు వేయాలనే నిబంధన పెట్టం...కేవలం పేదోడు అయితే చాలు ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేసే ప్రతీ సంక్షేమ పథకానికి అర్హుడేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏం ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అవినీతి రహిత పరిపాలను అందించే ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి పొంగులేటి స్పష్టం వచ్చారు. కూసుమంచి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇళ్లు ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో ఈ ఆనందం ప్రతిరోజు ఇలానే ఉండే విధంగా ఆ దేవుడు వారిని దీవించాలన్నారు. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాటి తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఇళ్లు పేదలకు కట్టించి ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు.... ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కావాలని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకొని ఒక సంవత్సరం పూర్తయి రెండో సంవత్సరంలోకి వచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏందో ప్రతి తెలంగాణ బిడ్డకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు పెద్దలు ఎలా కొల్లగొట్టారో తెలుసని అయినా కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఇచ్చిన ప్రతీ హామీని తెలంగాణ బిడ్డకు ఇస్తూ ఎక్కడా తెలంగాణలో పేదవాడు ఇబ్బంది పడొద్దు అని పేదవాడు కుటుంబం ఆనందంగా ఉండాలని తహతహలాడుతూ ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లమీద ఈ ప్రభుత్వం ఎంత చిత్త శుద్ధితో ఉందో చెప్పడానికి మొదటి విడతగా మొదటి సంవత్సరంలోనే

- **కులం, మతం చూసి సంక్షేమ పథకం ఇవ్వం**
- **ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే**
- **రాబోయే నాలుగు ఏళ్లల్లో 20 లక్షల ఇళ్లు లక్ష్యం**
- **ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం నిరంతర ప్రక్రియ**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **కూసుమంచిలో నమూన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం**

నాలుగున్నర లక్షల ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తక్కువలో తక్కువ 3500 ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఉన్నంతవరకు సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. జనవరి 26 నుంచి పేదలు మెచ్చే మరో నాలుగు సంక్షేమ హామీలు అమలు కాబోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఒకటే చెప్పదలుచుకున్నానని తెలంగాణ రాష్ట్రంలో ఉండే పేద వాడి కల నెరవేర్చడం కోసం అర్హులైన ప్రతీ పేదవాళ్ళకి ఈ ఇందిరమ్మ రాజ్యం రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు కట్టాలని చిత్తశుద్ధితో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్, ఖమ్మం ఆర్డీఓ, హౌసింగ్ ఈ ఈ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడు కూడా కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది

ఎన్ని ఒడి దూడుకులు ఎన్ని ఇబ్బందులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు జరిగిన పేదవాడి ముఖములో ఆనందం చూడటం కోసం పేదవాడి కల నెరవేర్చడం కోసం పేదవాడు కూడా ఒక గూడుని ఏర్పాటు చేయడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ కి మార్చిన భూములు తప్ప వ్యవసాయానికి యోగ్యమైన ఎన్ని ఎకరాలు ఉన్నా ఆనాటి ప్రభుత్వం సంవత్సరానికి 10000 ఇస్తే ఈనాడు ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా 12 వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అది పది లక్షలా, 15 లక్షల ఎన్ని లక్షలు అనేది కాదు ఎన్ని కార్డులు అయినా ఇస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని రెండు విడుతలుగా శ్రీకారం చుట్టబోతున్నమన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని దుబ్బ తండాలో ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
14-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు



### కాల్వ పనులకు నిధులు మంజూరు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగు నీరు అందించే బృహత్తర బాధ్యతను సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాబోయే వానాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న పనులకు ప్రాధాన్యత క్రమంలో భూ సేకరణ చేయాలని, పనులు చేపట్టి బిల్లుల చెల్లింపు చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా లిఫ్ట్ కెనాల్ తవ్వితే వైరాకు నీళ్ళు వస్తాయని, లక్షన్నర ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ప్రతిపాదిస్తే వెంటనే కాల్వ పనులకు నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల తెలిపారు. 20 సంవత్సరాలుగా మంత్రిగా తన జీవితంలో ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలానికి ఏదో ఒక ప్రాజెక్టు క్రింద సాగు నీరు సరఫరా చేసామని, రఘునాథ పాలెం మండలం కోసం బుగ్గ వాగు ప్రాజెక్టు చేపట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల పూర్తి కాలేదని, ఇక్కడ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన మంచుకొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు.







**ఖమ్మం, జనవరి -13, మహా:** సాగునీటి ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు.

జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసాయదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. గత పాలకులు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, మొదలగు భారీ ప్రాజెక్టుల క్రింద 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే సాధించారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 8500 కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరం ఆయకట్టు సాగులోకి రాలేదని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్పు కావాలని ప్రజలు భావించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచ్చిన్నం చేసినప్పటికీ, గత సంవత్సర కాలంగా ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ కొన్ని హామీలను నెరవేర్చామని, రెండవ సంవత్సరంలో ప్రజల అభీష్టం మేరకు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ,మహబూబాబాద్ ఎంపి బలరాం ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా



రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు









# రంగ రంగ వైభోగంగా గోదా-రంగనాథ కళ్యాణం

**ఖమ్మం సిటీ , జనవరి 13 , మహా:** ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి వారి దేవస్థానంలో సోమవారం ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదా - శ్రీరంగనాథ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు . అర్చకుల వేద మంత్రాల నడుమ విశ్వక్సేన పూజ పుణ్యా వచనం జీలకర్ర బెల్లం మాంగల్య ధారణ అక్షతారోపణ కార్యక్రమాలు శ్రీ వైష్ణవ సాంప్రదాయం ప్రకారం పాంచరాత్ర ఆగమానుసారం వైభవంగా నిర్వహించారు . భక్తుల పూలమాల మార్పిడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది . గోదా కళ్యాణ వైభవాన్ని ఆలయ అనువంశిక అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు భక్తులకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు , చక్రధరాచార్యులు ఆచార్య సందీప్ , భక్తమండలి చైర్మన్ జూలకంటి సతీష్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు .



# ఆత్మీయ కలయిక

**ఖమ్మం రూరల్,జనవరి13,మహా :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ తల్లి నీడలో... అంటూ 2009 2010 టెన్త్ బ్యాచ్ చెందిన కామంచికాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం కలుసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరవేసుకుంటు రోజంతా ఆనందంగా గడిపారు.అలాగే తమకు విద్యనేర్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు, రవి, వీరయ్య, విద్యార్థులు ఉసికల రవి, జంగల శరత్, గుండ్ర భరత్, ప్రవీణ్, వినయ్, జగదీష్, ఉపేందర్, వెంకట కృష్ణ, ప్రవీణ్, మాధవి, ఆశ, మానస, స్వప పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం

- హాట్‌టాపిక్‌గా మారిన ఘటన
- ఆటో ఢీ కొట్టిందంటూ ఆఖరి వాయిస్ మెసేజ్
- మోటార్ సైకిల్ మాత్రమే కనిపించిందని కుటుంబ సభ్యుల ఆందోళన



**ఖమ్మం రూరల్, జనవరి 13, మహా.:** ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం చోటుచేసుకున్న యువకుడి అదృశ్య ఘటన హాట్‌టాపిక్‌గా మారింది. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, కరుణగిరి ఏరియాలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో హనుమంతరావు కుటుంబం గత కొన్నేళ్లుగా బ్లాక్ సెంబర్ 18, ఇంటి నెంబర్ 104లో నివసిస్తోంది. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వీరికి ఇద్దరు కుమారులు జ్ఞానమయ, సంజయ్ కుమార్ (22) ఉన్నారు. వీరు సాఫ్ట్వేర్ కోర్సు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం చిన్న కుమారుడు సంజయ్ స్వగ్రామానికి చేరుకున్నాడు. రాత్రి 1:30కి పెద్ద కుమారుడు జ్ఞానమయ హైదరాబాద్ నుండి ఖమ్మానికి బయల్దేరడంతో, అతడిని తీసుకురావడానికి సంజయ్ తన టూ వీలర్ పై వెళ్లాడు. సంజయ్ తన అన్నకు ఫోన్ చేసి, "అమ్మ చికెన్ సెంటర్ వద్ద ఆటో ఢీ కొట్టింది" అని వాయిస్ మెసేజ్ పంపించాడు. ఆ వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తమై, కలువకట్ట ప్రాంతంలో వెతికారు. అక్కడ మోటార్ సైకిల్ మాత్రమే కనిపించగా, ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందారు. తండ్రి హనుమంతరావు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ ఎమ్ రాజు గాలింపు చర్యలు చేపట్టారు. ఏసీపీ తిరుపతి రెడ్డి నేతృత్వంలో పోలీసులు పరిసర ప్రాంతాల్లో క్లూస్ కోసం ప్రయత్నిస్తున్నారు. సంజయ్ అదృశ్యమైన సమయంలో ఆటోలో మరొక మహిళ శవం బయటపడటం స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. సంజయ్ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తూ, తమ కుమారుడిని కనిపెట్టాలని కోరుతున్నారు. సీఐ రాజు మాట్లాడుతూ, "సీసీ టీవీ ఫుటేజీ, ఇతర ఆధారాలు సేకరిస్తున్నాం. సంజయ్ ఆచూకీ కనుగొని బాధిత కుటుంబానికి అప్పగిస్తాము" అని తెలిపారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం



**నెలకొండపల్లి, జనవరి 13 మహా:** నేలకొండపల్లి మండలం లో పలు గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మండ్రాజుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ప్రత్యక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు బొర్రా కృష్ణ, తుమ్మ ఉపేందర్, నెల్లూరు రంగనాయకమ్మ, గుండు వేంకన్న భక్తులు పాల్గొన్నారు.

# మకర సంక్రాంతి శుభాకాంక్షలు



**నేలకొండపల్లి, జనవరి 13 మహా:** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని, పంటల పండుగలైన భోగి, సంక్రాంతి, కనుమ,అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను, శ్రేయస్సును, ఆయురా రోగ్యాలను, తీసుకురావాలని ఆకాంక్షించారు.. భోగి మకర సంక్రాంతి పర్వది నాలకు మన సంస్కృతిలో గొప్ప ప్రాము ఖ్యత ఉందన్నారు..భోగి మంటలు..రంగ వల్లులు..హరిదాసుల కీర్తనలు..గంగిరెద్దుల ఆటలు..గాలిపటాల సందళ్లు..పైరుపచ్చల కళకళలు..రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు..పిండి వంటల ఘుమఘుమలు.. బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మన అందరి పండుగ సంక్రాంతి అని అన్నారు..

# ఘనంగా పౌర్ణమి వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 13 మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలో బౌద్ధ స్తూపం వద్ద బుద్ధ పుష్య పౌర్ణమి సందర్భంలో బౌద్ధ బిక్షు భికు? సద్దా రక్కిత ఆధ్వర్యంలో వందనం, ప్రవచనం, ధ్యాన సాధన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం ధమ్మ దీక్ష కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాసకులు, ఉపాసికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భికు? సద్దా రక్కిత మాట్లాడుతూ, నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం ప్రస్తుత పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాచీన స్థూపం అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, బౌద్ధ సంఘాలు మరియు భిక్షువులు అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. స్థూపం వద్ద కనీస మౌలిక వసతులు లేకపోవడం గమనార్హం. పర్యాటకుల కోసం తాగునీటి సౌకర్యం లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఇది రాష్ట్రంలోని ఇతర బౌద్ధ క్షేత్రాలకూ సంబంధించిన సమస్యగా ఉంది. బౌద్ధం యొక్క గొప్పతనాన్ని గుర్తించి, ప్రభుత్వాలు వెంటనే ఈ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. భికు? సద్దా రక్కిత తవ్వకాల ద్వారా వెలుగుచూసిన పాత బౌద్ధ ఆరామాలు, నివాసాలు, ధ్యాన మందిరాల ప్రస్తావన చేశారు. ఈ స్థలాలను తిరిగి పూడ్చివేయడం కాకుండా, వాటిని వెలికితీసి సైట్ మ్యూజియంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్ర్యమంలో ఉపాసకులు పెద్దపాక వెంకట్, పగిడికత్తుల ఈదయ్య, డి.రవి కుమార్, కట్టెకోల వెంకటేశ్వరరావు, పత్తిపాటి వెంకట్, మాదాసి వెంకన్న, నాగరాజు, డాక్టర్ నవీన్, బొడ్డు బాబురావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గొల్లగూడెంలో ముగ్గుల పోటీలు



**ఖమ్మం రూరల్, జనవరి 13, మహా :** ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో బొడ్రాయి బజార్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇందులో 42 మంది మహిళలు పాల్గొని రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. మొదటి బహుమతి జంగలి నర్మదా( వెండి కుంకుమ కాయ) , ద్వితీయ బహుమతి చెవుల నాగమణి (మిక్సీ), తృతీయ బహుమతి మోదాల రమ్య( రైస్ కుక్కర్) గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావణ్య, గ్రామ పెద్దలు అంగడాల మల్లికార్జున్ , బి.వెంకటేశ్వర్లు, పి .వీరయ్య, జి. శ్రీను, తిరపయ్య ,భద్రయ్య, ఉపేంద్ర ,మహేష్ ,యాకయ్య ,నాగరాజు ,హుస్సేన్ ,గోపి, శ్రీను ,నరేష్ ,రవీందర్, వీరబాబు ,సంపత్ ,మహిళలు ఉమా, లక్ష్మీ, శివలింగ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, జనవరి 13, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో సోమవారం పాల్గొన్నారు. ఈ సమావేశం ముంబాయి కొలాబాలోని తాజ్ హొటల్ కన్వెన్షన్ హాలులో జరిగింది. సంఘం ఛైర్మన్ తట్కరే సునీల్ దత్తాత్రేయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఎంపీ రవిచంద్రను అధికారులు శాలువాతో సత్కరించారు. సమావేశంలో చమురు శుద్ధి కర్మాగారాలలో మౌలిక సదుపాయాలు, వాటి పనితీరు, అదనపు వసతుల కల్పనకు అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటి ఉత్పత్తుల ధరలు, రవాణా, మార్కెటింగ్ వ్యవస్థపై చర్చించడమే కాకుండా, ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై ఎంపీ రవిచంద్ర సూచనలు చేశారు.

# అంబురాన్నంటిన.. సంబురం..

తెల్లతెల్లవారంగా..మంచు కురుసే సమయాన..మనసును హత్తుకునే సంబురం.. భోగి మంటలు..హరినాథ కీర్తనలు.. గంగిరెద్దుల ఆటాపాటలు.. బంజారుల నృత్యాలు.. అహా అనిపించే విధంగా అందర్ని కట్టిపడేసే అద్భుత తీరులో సంక్రాంతి పండుగ జరిగింది.. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే అద్భుతాన్ని కూసుమంచిలో ఆవిష్కృతమైంది.. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సంక్రాంతి వేడుకలు జరుపుకోగా సంబరాలు.. అంబురాన్ని అంటాయి.. నియోజకవర్గంలో ఎన్నడు జరగని విధంగా సంక్రాంతి పర్వదినాన మూడురోజుల పండుగలోని మొదటి రోజు భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సతిమణి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ముందుగా భోగి మంటలను ప్రత్యేకంగా పూజలు చేసి ప్రారంభించారు. నాయకులతో కలిసి భోగి మంటల చుట్టు తిరుగుతూ సందడి చేశారు. నాయకులను, కార్యకర్తలతో కలిసి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి, ఎంపీకి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు పోటీ పడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందర్ని అప్యాయంగా పలకరించారు. ముఖ్యనాయకులు అందరు శాలువాలతో సన్మానం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు.









## హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల ఆటాపాటలు..

సంక్రాంతి అంటే ఆడవారి హరివిల్లులు.. రంగురంగుల ముగ్గులు..హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల ఆటాపాటలతో సంబురాలు చేస్తుంటాము..అచ్చు అలాగే తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా సంబురాలను నిర్వహించారు. ఈ సంబురాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. మంత్రి సతిమణి మాధురి అందమైన ముగ్గులు వేశారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. బంజార మహిళలతో కలిసి డ్యాన్సులు చేయడంతో నాయకులు, కార్యకర్తలు కేరింతలు కొట్టారు. అనంతరం హరిదాసు కీర్తనలు ఆలపిస్తుండగా ఆసక్తిగా విన్నారు. ఆయనకు బియ్యం, పెంపు ధాన్యాలను మంత్రి దంపతులు అందజేశారు. హరిదాసు ఆశీర్వాదం పొందారు. అనంతరం గంగిరెద్దుల ఆటాపాటలను తిలకించారు. డూ డూ బసవన్న విన్యాసాలను చూసి సంబుర పడ్డారు. వారి ఆటాపాటలకు పడిపడి నవ్వారు. బసవన్నలకు ధాన్యం, పప్పు ధాన్యాలు తినిపించారు. కాగా సంక్రాంతి సంబరాలను ఘనంగా ప్రారంభించారు.

## ఇది పథకాల పండుగ: మంత్రి పొంగులేటి..

సంక్రాంతి పండుగ పేద ప్రజల పథకాల పండుగ అని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్యాంఫ్ కార్యాలయంలో భోగి పండుగ సంబరాలు అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పాలేరు నియోజకవర్గ ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ, వారిని ఆ దేవుళ్ళు చల్లగా చూడాలని కోరారు. సంక్రాంతి పర్వదినంను అందరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు. అయితే అన్ని పండుగల కంటే ఈ పండుగ తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన పండుగ అని, పేద ప్రజల కలల పండుగ అని కొనియాడారు. ఈ సంక్రాంతి పండుగకు నాలుగు అద్భుతమైన పథకాలను తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే భూమి లేని నిరుపేదలకు రూ.12వేలను అందిస్తున్నామని ప్రకటించారు. టీఆర్ఎస్ పాలించిన పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం వచ్చిన ఏడాదికే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే ఆలోచనతో పస్ట్ విడతగా 4లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నామని, అత్యంత నిరుపేదలకు మొదటి దపాలో ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు. పథకాన్ని సంక్రాంతికి ప్రారంభమవుతున్నాయని స్పష్టం చేశారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ రోజు నుంచి ఈ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరైయ్యారు.